# తప్పు నాది కాదు

దున్నపోతా దున్నపోతా దుక్కెందుకు దున్నలేదు
జీతగాడు కాడి కట్టలేదు.
జీతగాడా జీతగాడా కాడెందుకు కట్టలేదు
రైతు జీతమివ్వలేదు
రైతూ రైతూ జీతమెందుకు ఇవ్వలేదు
సోల దొరుకలేదు
సోలా సోలా ఎందుకు దొరుకుతలేవు
వడ్లాయన చెక్కుతలేడు
వడ్లాయనా వడ్లాయనా ఎందుకు సోల ఎందుకు చెక్కుతలేవు
బాడిసె బండవారిపోయింది.
బాడిసా బాడిసా ఎందుకు తెగుతలేవు
కమ్మరి పదునువెట్టలేదు.
కమ్మరీ కమ్మరీ పదునెందుకు పెట్టలేదు
కొలిమి మండుతలేదు.
కొలిమీ కొలిమీ ఎందుకు మండుతలేవు
తిత్తి చినిగిపొయ్యింది.
తిత్తీ తిత్తీ కొత్తగెందుకు అవుతలేవు
దున్నపోతు చస్తలేదు.